జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ శుక్రవారం 29 మే 2026 సంపుటి : 16 సంచిక : 113 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కామారెడ్డిలో అంతరాష్ట్ర

# కిడ్నాప్ ముఠా కలకలం




అక్రమ తుపాకీతో వ్యాపారవేత్త కిడ్నాప్‌కు స్కెచ్!

ప్లాన్ భగ్నం చేసి అక్రమ ఆయుధంతో సహా ఆరుగురిని అరెస్ట్ చేసిన తాడ్వాయి పోలీసులు!

పోలీసుల అప్రమత్తతతో భగ్నమైన భారీ నేర కుట్ర -- అక్రమ ఫైర్ ఆర్మ్, రబ్బర్ బుల్లెట్లు స్వాధీనం.

## తాడ్వాయి 22వ ప్యాకేజీ కాలువ పనులు

# పూర్తి చేయాలి



# రెక్కల కష్టం నీళ్ల పాలు..





హైదరాబాద్ : రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. కనికరం లేని కాంగ్రెస్ పాలనలో(జశీఅస్త్రతీవంం తీబశ్రీవ) అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు(ఘుఎంఎఎ) అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంమవుతున్నారు. ప్రభుత్వ సహకారం లేకున్నా తన స్వేధంతో సేద్యం చేసిన రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు.జఉఎ డ ాశీఝశ్రీ +బఱఎవం పుట్లకొద్ది పసిడి సిరులను పండిస్తే కాంగ్రెస్ నిర్లక్ష్యం, రైతుల పట్ల చిన్న చూపుతో తీవ్రంగా నష్టపోతున్నారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దవుతున్నాయి. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఉసురు తీసుకునే ఏ ప్రభుత్వం కూడా బాగుపడదని శాపనార్థాలు పెడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.



# గురుకుల పాఠశాలలకు ఎంపికైన సత్యశోధక్ విద్యార్థులు అభినందించిన ప్రిన్సిపాల్- ఆర్. నర్సయ్య

**సిరికొండ (ప్రజా జ్యోతి )మే 28** సిరికొండ మండలం కేంద్రంలోని ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా లోని వివిధ గురుకుల పాఠశాలలకు 24 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి. ప్రణిత (ధర్మారం – జి ), ఎం. రుద్ర, డి. అభిలాష్, బి. రిష్విత్ (ధర్మారం – బి), కె. ధర్షిణి, ఆర్. అద్వీత (సుద్దపల్లి), వి. సాహిత్య, పీ. నిత్యశ్రీ, టి. కీర్తిక, ఎస్. దీక్షిత, (చిమన్‌పల్లి – జి), కె. అభినయ్, కె. అభిషేక్ (చిమన్‌పల్లి – బి) ఎం. శ్రీవర్షిణి (బోధన్ – జి), జి. అక్షయ్ కుమార్ (బోధన్ – బి), బి. శ్యాంసుందర్, టి. శివచరణ్ (యెల్లారెడ్డి), బి. అఖిరానందన్, ఎం. శశి కుమార్ (ఉప్పల్‌వాయి), సిహెచ్. అభిలాష్ (ఇందల్‌వాయి), ఎన్. ప్రిన్సీజోయ్ (కంజర), బి. సుకృతి (తిర్మన్‌పల్లి), ఎ. రజ్నీష్ (వేల్పూర్), జి. అశ్విన్ (రాంపూర్), జి. రిష్వంత్ గౌడ్ (పోచంపల్లి) లు 2026–27 విద్యా సంవత్సరానికి ఎంపికయ్యారు. గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఎంపికైన విద్యార్థులను




అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషి మరియు నాణ్యమైన బోధనతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం మరియు విద్యార్థుల పట్టుదల ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణి విడనాడాలని సిపిఎం నిరసన నిజామాబాదు

అర్బన్ ప్రజాజ్యోతి మే 28: కేరళ మాజీ ముఖ్యమంత్రి ఈనాటి ప్రత్యక్ష నాయకుడైన. పినరై విజయఅ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో ఈడి దాడులను చేయించిందని ఈ దాడులను నిరసిస్తూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసన ధర్నాను నిర్వహించి బిజెపి కక్ష సాధింపు ధోరణికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేయడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో సిపిఎం పార్టీ నాయకులు అత్యంత నీతి నిజాయితీతో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పని చేయటం జరుగుతుందని. గత పది సంవత్సరాల పాటు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరై విజయం సొంత ఇల్లు కూడా లేకుండా ముఖ్యమంత్రి పదవి దిగిపోయిన వెంటనే అద్దె ఇంట్లోకి వెళ్లిపోవటం జరిగిందని అటువంటి నిజాయితీపరుడు అయిన విజయం మరియు ఆయన కుటుంబ సభ్యుల ఇండ్లపైన ఈడి దాడులను నిర్వహించటం జరిగిందని. ఈ సోదాల్లో అధికారులకు ఎటువంటి ఆధారాలు లభించలేదని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకొనుట కొరకు ఈడిని, సిబిఐ, ని ఇన్కమ్ టాక్స్ ను ,తదితర సంస్థలను ఉపయోగించుకొని బయోత్పాత వాతావరణాన్ని సృష్టించి ఆ నాయకులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, కానీ దేశంలో అత్యంత







తక్కువ కాలంలోనే కుబేరులుగా మారిన ఆదాని, అంబానీ, తదితర పెద్ద కార్పొరేట్ వ్యక్తుల ఇళ్ల పైన మాత్రం ఎటువంటి దాడులు జరపకుండా, తమ అవసరాలకు ఉపయోగపడే విధంగా వారిని ఉపయోగించుకుంటున్నారని స్వాతంత్ర ఉద్యమంలో ఎటువంటి పోరాటం చేయని బిజెపి నాయకులు ఈరోజు దేశ జాతీయత విలువల గురించి మాట్లాడుతున్నారని ,కానీ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్రం నా జన్మ హక్కు అనే నినాదంతో బ్రిటిష్ వారి తూటాలకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన కమ్యూనిస్టులకు, ఇటువంటి ఈడీ దాడులతో భయపెట్టాలనుకుంటే వారివి అవివేకమే అవుతుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల మూలంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్న సందర్భంలో వారిని దృష్టిని మరల్చడం కోసం సిపిఎం నాయకుల ను ఈడి దాడులు చేశారని ఇటువంటి ఈడీలు, బోడీలు, మోడీలు ఏమి చేయలేవని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ తన విధానాన్ని మార్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆలోచించాలని ఆయన అన్నారు. లేని ఎడల రాబోయే కాలంలో సిపిఎం పార్టీ రాజకీయంగానే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతుందని, ప్రజలందరూ ఈ కక్ష సాధింపు ధోరణికి వ్యతిరేకంగా కలిసి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు జిల్లా కమిటీ సభ్యులు సుజాత నగర నాయకులు నల్వాల నరసయ్య, అనసూయమ్మ, అనిత ,అంజయ్య, ఈవీఎల్ నారాయణ అబ్దుల్, రాము, ఇమామ్, రాజు, సతీష్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా బక్రీద్ వేడుకలు సామూహిక ప్రార్థనలు

**సిరికొండ( ప్రజా జ్యోతి)** మే 28 సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంతోత్సవాల మధ్య జరుపుకున్నారు పండుగ రోజు ఉదయాన్నే చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లిం పురుషులు, పిల్లలు నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానాల వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించినట్లు ముస్లిం కమిటీ, జమేతుల్మా మండల అధ్యక్షులు లియాకత్ అలీ తెలిపారు ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు సామూహిక నమాజు పూర్తయిన తర్వాత మత గురువులు( ఇమామ్ లు ) మతగ్రంథాలను చదివి సేవా భావం,



మానవత్వం, పెంపొందించుకోవాలని సూచించారు ముస్లింలు పిల్లలు పాల్గొన్నారు

# నాలుగో రోజుకు చేరిన వివో ఎలా సమ్మె కనిపించని ప్రభుత్వం

కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద వివోఏలు చేపట్టిన నిరాహార దీక్ష నాల్గవ రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు విధులు నిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. అదేవిధంగా 58 జీవోను వెంటనే రద్దు చేయాలని పనికి తగిన పారితోషకం ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్రిక్తవం చేస్తామని హెచ్చరించారు. నాలుగో రోజుకు చేరిన మమ్మల్ని పట్టించుకోకుండా మా సమస్యలు పరిష్కరించకుండా మాతో వెట్టి చాకిరి చేయించుకుంటూ మేము చేసిన డిమాండ్లు ఒప్పుకోకపోతే మరింత ఉద్వృత్తం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సరళ కవిత లావణ్య సువర్ణ కిషన్ రాధిక భాగ్య సప్న అజిత పాల్గొన్నారు

# ఇందల్వాయిలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదుగా వద్ద మసీదుల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకొని అల్లాను ప్రార్థించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని క్షేమంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. ముస్లిం మత పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పండుగను పెద్దల సమక్షంలో నిర్వహిస్తామని పెద్దలను జ్ఞాపకం చేసుకొని ఈదుగా వద్ద ప్రార్థనలు చేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటాం అని పెద్దలు చెప్పడమైనది బక్రీద్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన పర్వదినం అని పేర్కొంటారు ప్రేమ త్యాగం సహనానికి ప్రతిగా ఈ పండుగ నిలుస్తుందని అన్నారు. అల్లా కరుణతో సమాజంలో శాంతి భద్రత నిలకోవాలని కోరుతూ ప్రత్యేక దువ్వ ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఎస్కే కాజా. ఎస్ కే తాహెర్. తాజుద్దీన. అఖిల్ ఖాన్. హాయ్ మధు ఖురేషి. కరీం. గఫర్ తదితరులు పాల్గొన్నారు



# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**(ప్రజాజ్యోతి, నందిపేట్)** నందిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాహ్‌లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించారు.

ప్రార్థనల అనంతరం సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని బీదలకు, బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. హిందూ, ముస్లింలు కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. “గోవు ఖుర్బానీ చేయవద్దు -- ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పండుగ చేసుకుందాం” --- జామే మస్జీద్ ఇమామ్ జామే మస్జీద్ ఇమామ్ ఈద్గాహ్‌లో ప్రసంగిస్తూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని తెలిపారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సేవాభావం, మానవత్వం, ప్రేమాభిమానాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే గోవు ఖుర్బానీ చేయవద్దని, పరస్పర మత భావాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై వ్యర్థాలు పడవేయకుండా పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.

# జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు సౌమిత్ ఎంపిక



**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే – 28 :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి యెనుగందుల సౌమిత్ జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేముల నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ?గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సౌమిత్ నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచాడు. అక్కడ చూపిన ప్రతిభ ఆధారంగా అతను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు గోవాలో జరగనున్న 9వ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో సౌమిత్ తెలంగాణ జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు. ?తమ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, పీడీ వేముల నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు. సౌమిత్ జాతీయస్థాయిలో కూడా రాణించి, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ?జాతీయ పోటీలకు ఎంపికైన సౌమిత్‌ను సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# బోధన్‌లో బక్రీద్ పండుగ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్. సాయి చైతన్య....



ప్రజా జ్యోతి బోధన్. మే. 28..నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్‌లో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డు ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, టౌన్ ఎస్‌హెచ్‌వో వెంకట్ నారాయణతో పాటు సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలంలోని లచ్చపేట మహాబాల రైస్ మిల్ లక్ష్మీరావులపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ కలిసి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లు, అన్‌లోడింగ్ ప్రక్రియ, రవాణా ఏర్పాట్లను సమీక్షించారు. ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.బక్రీద్ పండుగ సందర్భంగా డ్రైవర్ల కొరత లేకుండా రవాణా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఇటీవల రవాణాదారులతో సమావేశం నిర్వహించి, నిరంతర రవాణా సేవలు కొనసాగించాలని ఆదేశించారు. వరి రవాణాలో పాల్గొంటున్న డ్రైవర్ల సేవలను అభినందిస్తూ, ముఖ్యంగా మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రవాణాదారులు, డ్రైవర్లు అభినందిస్తూ,వరి ధాన్యం సకాలంలో తరలింపునకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం డ్రైవర్లకు దుస్తులు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** బక్రీద్ పండుగ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పండుగ సమయంలో కూడా వరి ధాన్యం రవాణా సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## జువ్వాడిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



**గాంధారి, మే 28 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామంలో గురువారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరంతా సందడిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కాంటెస్ట్ సర్పంచ్ మచ్చర్ల మానస-శ్రీకాంత్ పాల్గొని గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పసిడి పంటలు పండాలని, పాడి పశువులు అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి వాతావరణంలో వేడుకలను జరుపుకున్నారు.

## జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు మిసిమి పాఠశాల విద్యార్థి శాశ్వంత్ ఎంపిక





**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 28 :** మండల కేంద్రంలోని మిసిమి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సి.హెచ్. శాశ్వంత్ జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండంట్ బాలి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొన్న శాశ్వంత్, తన అద్భుత ప్రతిభతో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు గోవాలో జరిగే 9వ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో అతను తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి శాశ్వంత్‌తో పాటు, అతనికి తగిన శిక్షణ అందించి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్‌ను కరెస్పాండంట్ బాలి రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందిస్తూ జాతీయ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## కోటగిరి మండల కేంద్రంలో ని నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు.



**కోటగిరి, మే 28, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీలో నందమూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నందమూరి తారకరామారావు గారి 103 వ జయంతి సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలో గల శ్రీ నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహానికి బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాయి అగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు, పూల మాల వేసి నివాళాలు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, అనంతరం కోటగిరి మండల కేంద్రం మీర్జాపూర్ క్యాంప్ లో జనరల్ ఫంక్షన్ హాల్ స్థలం దాత కీ.శే. శ్రీమతి మిక్కిలినేని నారాయణమ్మ - కీ. శే. శ్రీ మిక్కిలినేని వెంకటరత్నం గారి జ్ఞాపకార్థం నిర్మాణం కొరకు హెచ్ డి ఎఫ నిధులు 1 కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోటగిరి, పోతంగల్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, నందమూరి తారక రామారావు గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గ ముస్లిం ప్రజలకు బక్రీద్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే.శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.





**కోటగిరి, మే 28, ప్రజాజ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులందరికీ, ఈద్ ఉల్-అధా ముబారక్ ( బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ) తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు, బక్రీద్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శు భాకాంక్షలు తెలిపిన మనసులో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాయి అగర్వాల్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ మైనార్టీ సోదరులందరికీ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ప్రజా జ్యోతి, ఏర్గట్ల, మే 28:**మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఈద్గాహ్, మసీదులకు చేరుకున్న ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక దువా చేశారు. పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి సందడి చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సహనం, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పండుగ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించారు.

## బోధన్ పట్టణ కేంద్రంలోని ఐకెపి ఆఫీస్ వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 28..** బోధన్ పట్టణ కేంద్రంలోని ఐకెపి ఆఫీస్ వద్ద. ఐకెపి వివో ఏ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ నాలుగో రోజుకు చేరుకుంది.. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఛీ=ణ నిజాంబాద్ జిల్లా కమిటీ మద్దతు ఇవ్వడం జరిగింది. వారికి మద్దతుగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు గైని రాములు. జిల్లా కార్యదర్శి ఏశాల గంగాధర్.. ఇరువురు మాట్లాడినారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే ఐ.కె.పి ఎశీూ వెంటనే పిలిచ వారితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేసి సమ్మె నిరంత చేయాలని డిమాండ్ చేసినారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల మద్దతు ప్రజల మద్దతు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.. ప్రధాన డిమాండ్లు. పని భారాన్ని తగ్గించాలి. కనీస వేతనం నెలకి 26000. ఇవ్వాలి అర్హులైన వారికి సీసీలుగా నియమించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రమాద ఆరోగ్యం సాధారణ 20 లక్షల కల్పించాలి 58 జీవోను సవరించాలి. అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. వెంకటేష్. రమేష్. పోశెట్టి. నరేష్. లక్ష్మి. కృష్ణవేణి. గోదావరి. గంగ భవాని. రాజమణి. తదితరులు పాల్గొన్నారు.. ఏశాల గంగాధర్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఛీ=ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి. 9010585377

## ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కమ్మ సంఘం..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 28..నిజామాబాద్** జిల్లా బోధన్ పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి 103వ జయంతి సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివన్నారాయణ గారు, సంఘ సభ్యులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, రాజకీయ మరియు సినీ రంగాల్లో విశిష్ట సేవలు అందించారని వక్తలు కొనియాడారు.
అదేవిధంగా వర్ని మండలంలోని శ్రీనగర్ గ్రామంలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఎన్టీఆర్ సేవా స్ఫూర్తిని చాటిచెప్పారు. కోటగిరి మరియు పరిసర గ్రామాల్లో కూడా ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన జయంతి వేడుకలు విజయవంతం కావడంతో నిర్వాహకులను పలువురు అభినందించారు.

## ఆకతాయిలకు అడ్డా గా మారిన రైతు వేదిక



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 28** సిరికొండ మండలం న్యావనంది గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన రైతు వేదిక నిరుపయోగంగా మారింది అదే తనువుగా ఆకతాయిలకు,మందుబాబులకు , అడ్డగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ప్రధాన ద్వారం పగలగొట్టి మద్యం సీసాలు చిందరవందరగా పడి ఉన్నాయని తెలిపారు ఇప్పటికైనా రైతు వేదికను రైతులకు ఉపయోగపడే విత్తనాలు, ఎరువులు, సరపర కేంద్రంగా రైతువేదికను ఉపయోగించుకోవాలని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు రైతులు కోరుకుంటున్నారు

# బీసీ సంక్షేమ సంఘం రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోపాల్ యాదవ్...





**నిజామాబాదు అర్బన్, ప్రజాజ్యోతి, మే 28 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా డిచ్‌పల్లి మండలం సాంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు సంగి గోపాల్ యాదవ్ నియమితులయ్యారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు గురువారం ఆయనకు జిల్లా కేంద్రం గీత భవన్లో బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, రాజకీయ ప్రాధాన్యత, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బీసీ జేఏసీ చైర్మన్ పీ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు, ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధే సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ బొబ్బిలి నర్సయ్య మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంఘటిత శక్తితోనే హక్కులు సాధించుకోవచ్చని అన్నారు.

జర్నలిస్టుగా ప్రజా సమస్యలకి పరిష్కారం తెలుసు : గోపాల్ యాదవ్

నూతనంగా నియమితులైన సంగి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ 19 ఏళ్లుగా జర్నలిస్టుగా పని చేసిన అనుభవం వల్ల ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో అనుభవం ఉంది అన్నారు. బిసి లు ఇప్పుడు రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, బీసీ జేఏసీ కో ఛైర్మన్స్ పుప్పాల రవి, ఎండల ప్రదీప్, సోమ హనుమంత్ రావు, చింతకాయల రాజు, లక్ష్మణ్ శివాజీ రావు, నవాతే ప్రతాప్, కో కన్వీనర్ నరేందర్, బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.


# బోధన్ పట్టణంలో జోహార్ ఎన్టీఆర్ -- 103వ జయంతి సందర్భంగా ఘన నివాళులు.



**కోటగిరి, మీ 28, ప్రజా జ్యోతి.** బోధన్ పట్టణంలో తెలుగు యువత ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానటుడు, మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా బోధన్ పట్టణంలో పంటకుర్దు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి స్వీట్లు పంపిణీ చేస్తూ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు సినీ రంగంలో తన అద్భుత నటనతో దేవతా పాత్రలకు ప్రాణం పోసి కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించిన ఎన్టీఆర్ గారు నటసార్వభౌముడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. తెలుగు సినిమా ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి సినీ రంగానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

అనంతరం రాజకీయ రంగంలో అడుగుపెట్టి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశానికి చాటిచెప్పేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలో అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ గారేనని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రూ.2 కిలో బియ్యం పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ గారి సేవలు, ఆశయాలు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట గోపాల్ రెడ్డి, పావులూరి వెంకటేశ్వరరావు, బాలగంగాధర్ రావు, బదూరి కృష్ణారెడ్డి, సచిన్ పటేల్, బోధన్ మండల కార్యదర్శి ఈశ్వరరావు, తన్నీరు సుబ్బారావు, పావులూరి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, సుధాకర్ మేస్త్రి, అల్లం నేని సాయి, బాబురావు, రామారావు,సుధాకర్ మేస్త్రి, ఎం రామారావు, వి. వెంకటేశ్వరరావు, గోగినేని సుబ్బారావు, విఠల్, బొగుళ్ళ వినోద్, వై. సత్యనారాయణ, మార్ని రాజా, ఎం రవికుమార్ తెలుగుదేశం నాయకులు, మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ





**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** బక్రీద్ పర్వదినాన్ని

## యం. రాజేష్ చంద్ర, ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈద్గాకు ప్రార్థనల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, మరియు పార్కింగ్ వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని అన్ని ఈద్గాలు మరియు మసీదులలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలోని ముఖ్య ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతర పెట్రోలింగ్ (గస్తీ) కొనసాగించామని ఎస్పీ వివరించారు. ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, సోదరభావంతో శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.

# షబ్బీర్ అలీకి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్

ఇప్ప ఉమారాణి శ్రీనివాస్




**కామారెడ్డి ప్రతినిధి మే 28.** (ప్రజాజ్యోతి) ముస్లింల పవిత్ర పండుగ అయిన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా)ను పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కామారెడ్డి పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కి హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించి ఈ సందర్భంగా పలు విషయాలు చర్చకు వచ్చాయి. పట్టణంలో పండుగ వాతావరణం ప్రశాంతంగా, సంతోషంగా సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్‌లో బస్సు ఢీకొని గేదె మృతి



**నిజాంసాగర్ మే 28 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండలంలోని పెద్ద పువ్వుల వద్ద గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిట్లం నుంచి నిజాంసాగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుతున్న మూడు గేదెలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక గేదె అక్కడికక్కడే మృతి చెందగా, మరో రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం కారణంగా కొంతసేపు రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన గేదెలను స్థానికులు పక్కకు తరలించగా, ట్రాఫిక్‌ను సవ్యంగా నిర్వహించారు. అనంతరం ప్రమాదానికి గురైన బస్సును పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి ఘటనపై విచారణ చేపట్టారు.

# ఇస్రోజీవాడి -- రంగంపేట గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు





**కామారెడ్డి రూరల్ మే 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి మరియు రంగంపేట గ్రామాలలో పవిత్ర బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొని ప్రజలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెల్లవారుజామునే ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదులకు చేరుకుని ప్రత్యేక నమాజులు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, మానవతా విలువలకు ప్రతీకగా భావిస్తారని ముస్లిం పెద్దలు తెలిపారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. గ్రామంలోని ప్రజలు మత సామరస్యాన్ని చాటుతూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులతో సందడి చేయగా, యువకులు పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో ప్రత్యేక విందులు ఏర్పాటు చేసి బంధుమిత్రులను ఆహ్వానించి ఆనందంగా గడిపారు. గ్రామంలోని ముస్లిం కుటుంబాలు పేదలకు సహాయం చేస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు కలిసి ఐక్యతకు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాసిం, యాదుల్, అనిఫ్, మగ్బుల్, అజీజ్ పాషా, చంద్ ఉసేన్‌తో పాటు గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు, యువకులు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బక్రీద్ వేడుకలు గ్రామంలో భక్తి, ఆనందం, ఐక్యతను ప్రతిబింబించేలా వైభవంగా కొనసాగాయి.

# బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు





మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** పవిత్రమైన బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో గల ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.

అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ . ఈద్–ఉల్–అజ్హా పండుగ విశ్వాసం, త్యాగం, కరుణ, మానవత్వం వంటి గొప్ప విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు.

ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం నిండాలని ఆకాంక్షించారు. సమాజ సేవ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కుల గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అన్నారు బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన చర్యలపై ధ్వజం ఎత్తారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. కుల గణన మరియు ఎస్.ఐ.ఆర్ పై దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, కుల గణన ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడాతూ. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన (సెన్సస్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన అత్యంత కీలకం. దీనిపై స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి" అని ఆయన ఆదేశించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను అక్రమంగా తొలగిస్తూ దేశ మనుగడకే ప్రమాదం తెచ్చేలా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రాలపై ఒత్తిడి,బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలలో ఎలక్షన్ కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి, 'ఎస్ ఐ ఆర్' పేరుతో లక్షలాది ప్రతిపక్ష ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తున్నారని మండిపడ్డారు.

ఇందుకు బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలే ఉదాహరణలు.

పశ్చిమ బెంగాల్‌లో అధికారం దక్కించుకోవడం కోసం ఏకంగా 95 లక్షల ఓట్లను తొలగించారని, అలాగే బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహాలో ఓట్లను తొలగించి అక్రమంగా ఎన్నికల్లో గెలిచారని ధ్వజమెత్తారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి, తమ వివరాలను అందిస్తూ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని మరియు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

గంగా–జమునా తహజీబ్ వర్ధిల్లాలి -- గోవుకు మద్దతు

భారతదేశం ఎంతో కాలంగా 'గంగా–జమునాతహజీబ్' భిన్నత్వంలో ఏకత్వం అనే సాంప్రదాయంతో వర్ధిల్లుతోందని అయితే మతతత్వ బీజేపీ పార్టీ ప్రజల మధ్య విద్వేషాలు రేపి, సమాజాన్ని విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. అలాగే, ఆవును దేశ జాతీయ జంతువుగా (నేషనల్ అనిమల్) ప్రకటించాలని దేశ ముస్లిం మత పెద్దలు కోరగా, మహమ్మద్ అలీ షబ్బీర్ దానికి సంపూర్ణ సమర్థన తెలుపుతూ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ లౌకికత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తూ, భారతీయులందరూ ఒకటే. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా దేశాభివృద్ధికి పాటుపడాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులకు, అలాగే ఇటీవల ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు మరియు ఇతర నాయకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని కర్షక్ బీఈడీ కళాశాల లో వైభవంగా నిర్వహించబడనుంది. విద్య, సామాజిక సేవ మరియు ప్రజా నాయకత్వ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ బంధువులను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి మాట్లాడుతూ, గౌడ సమాజ యువత విద్యా రంగంలో మరింత ముందుకు రావాలని, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడం ద్వారా ఇతరులకు స్ఫూర్తిగా నిలపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఇటీవల గ్రామాలు, పట్టణాల్లో ప్రజా సేవకు ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులను సన్మానించడం ద్వారా సమాజ ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌడ బంధువులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమ ఏర్పాట్లలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, నరేష్ గౌడ్, కరోల్ల శేఖర్ గౌడ్, అంకన్న గారి గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు.



# కాలు ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అందజేత

**సకాలంలో రక్తాన్ని అందజేసిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కస్వ సుజిత్**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో ప్రమాదంలో గాయపడి కాలు ఆపరేషన్ ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావాల్సిన రక్తాన్ని పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కస్వ సుజిత్ సహకారంతో సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడం వలన పట్టణంలోని రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు పూర్తిగా తగ్గిపోవడం జరిగిందని చాలామంది రక్తదానం చేయడం వలన బలహీనతలు ఏర్పడతాయని ముందుకు రావడంలేదని రక్త దానం చేసే వారికి ఎలాంటి బలహీనతలు ఏర్పడమని ప్రతి సంవత్సరం రెండుసార్లు రక్తదానం చేయడం వలన గుండెజబ్బు,క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేలు తెలియజేయడం జరిగిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రక్త దానానికి ముందుకు వచ్చిన సుజిత్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ లు పాల్గొనడం జరిగింది.



# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన జిల్లా యంత్రాంగం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చొరవతో వేగవంతమైన చర్యలు**


**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఈ నెల 27వ తేదీ తెల్లవారుజామున కురిసిన అకాల వర్షాల కారణంగా రామారెడ్డి, దోమకొండ, సదాశివనగర్ , మాచారెడ్డి మండలాల పరిధిలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో (పి పి సి ఎస్) పాక్షికంగా, పూర్తిగా తడిసిన ధాన్యం నిల్వలు నమోదయ్యాయి. సుమారు 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం వర్ష ప్రభావానికి గురైన సందర్భంగా అధికారులు జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ అధికారులు, డి ఆర్డిఓలు, డిసిఓలు, పిపిసి ఇన్‌చార్జీలు , ఫీల్డ్ స్థాయి సిబ్బంది వెంటనే కొనుగోలు కేంద్రాలకు చేరుకుని చర్యలు చేపట్టారు.ప్రభావితమైన 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పార్బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి భద్రపరిచారు. ధాన్యం మరింత దెబ్బతినకుండా ఉండేందుకు రవాణా, అన్‌లోడింగ్ , నిరంతర పర్యవేక్షణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు .

జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి తీసుకున్న చర్యలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.వాతావరణ హెచ్చరికలు మరిన్ని వర్షాల అవకాశాల దృష్ట్యా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,82,760 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, దాని విలువ రూ. 914.41 కోట్లుగా నమోదైంది. ఇందులో 3,27,996 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రూ.



783.57 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మొత్తం చెల్లింపుల శాతం 86 శాతానికి చేరుకుందన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు, రవాణా చెల్లింపుల ప్రక్రియలను సజావుగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు పర్యవేక్షిస్తున్నదని కలెక్టర్ తెలిపారు.

# తాడ్వాయి 22వ ప్యాకేజీ కాలువ పనులు పూర్తి చేయాలి



**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** ఈనెల 31న కర్షక్ బీడీ కాలేజీలో రైతుల మేధావులు సమావేశం22 ప్యాకేజీకి నిధులు కేటాయించాలి మే 31న కామారెడ్డిలో రైతులు, మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంకాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని 22వ ప్యాకేజీకి తక్షణమే నిధులు కేటాయించి బడ్జెట్‌లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 31న కామారెడ్డిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కామారెడ్డిలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. తాడ్వాయి మండలంలో చేపట్టిన "22వ ప్యాకేజీ కాలువ" పనులు కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పరిధిలో కొనసాగుతున్నాయి. ఈ ప్యాకేజీ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొంటున్నారు. తాడ్వాయి మండలంలోని బ్రహ్మాజీవాడి గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రధాన కాలువ నిర్మాణం కోసం భూమి సేకరణ చేపట్టినట్లు ప్రభుత్వ నోటిఫికేషన్లలో వెల్లడైంది. ఈ కాలువను "ఎడమ ప్రధాన కాలువ"గా అధికారులు పేర్కొన్నారు. 22వ ప్యాకేజీ పరిధిలో కాలువ తవ్వకం, భూమి స్వాధీనం, సాగునీటి పంపిణీకి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని సమాచారం. 2024--2025 కాలంలో కూడా భూమి సేకరణ ప్రక్రియ కొనసాగినట్లు అధికారిక ప్రకటనల్లో వెల్లడైంది. కాల్వ నిర్మాణం పూర్తిచేసి తలమండ్ల చెరువులో కలిపినట్లయితే కింద ఉన్న బిక్కునూరు. దోమకొండ పాల్వంచ .మాచారెడ్డి మండలాలకు భూగర్భ జలాలు మెరుగుపడే అవకాశం ఉందని కావున కాల్వ పనులు తొందరగా పూర్తి చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

ఈ కాలువ నిర్మాణంతో రైతులకు సాగునీరు అందడం, చెరువులు నింపడం, భూగర్భ జలాలు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. రైతాంగానికి దీర్ఘకాలికంగా మేలు చేసే ప్రాజెక్టుగా దీనిని అధికారులు పేర్కొంటున్నారు.

# దెబ్బతిన్న నరాలకు ఆధునిక శస్త్రచికిత్సలు

**సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చేతి కదలికలు తిరిగి సాధ్యం**

**యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.ప్రకాష్**




**కామారెడ్డి టౌన్ మే 28 (ప్రజా జ్యోతి)** ప్రమాదవశాత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ) వైద్యులు డాక్టర్ పి. ప్రకాష్ తెలిపారు. గురువారం కామారెడ్డిలోని యశోద హాస్పిటల్ రిసీవింగ్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బతినే పరిస్థితిని "బ్రాకియల్ ప్లెక్సస్ ఇంజరీ"గా పిలుస్తారని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వల్ల ఈ గాయాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే యువతలో ఈ సమస్య అధికంగా కనిపిస్తున్నదన్నారు. నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన అవగాహన లేక వైద్యులను సంప్రదించడంలో ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. సరైన సమయంలో నరాలకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. నరాల గాయాల వల్ల చేతిలో కదలికలు తగ్గిపోవడం, స్పర్శ లేకపోవడం, చేయి చచ్చుబడినట్టుగా ఉండడం, భుజం లేదా మోచేయి పనిచేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. నరాల తీవ్రతను బట్టి ఈ లక్షణాలు మారుతాయని పేర్కొన్నారు. చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్రచికిత్స నిపుణులను సంప్రదించి చికిత్స తీసుకుంటే తిరిగి చేతికి కదలికలు, స్పర్శ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. చికిత్సలో భాగంగా తెగిన నరాలను మళ్లీ జోడించడం, ఇతర నరాలను అనుసంధానం చేయడం, కండరాలను జతచేయడం, టెండన్ ట్రాన్స్‌ఫర్ సర్జరీ వంటి ఆధునిక విధానాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

నరాల గాయాల తీవ్రత, కాలపరిమితిని బట్టి తగిన సమయంలో శస్త్రచికిత్సలు చేస్తే రోగులు సాధారణ స్థితికి చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ పి. ప్రకాష్ తెలిపారు.

# కామారెడ్డిలో అంతరాష్ట్ర కిడ్నాప్ ముఠా కలకలం:

**అక్రమ తుపాకీతో వ్యాపారవేత్త కిడ్నాప్‌కు స్కెచ్!**

**ప్లాన్ భగ్నం చేసి అక్రమ ఆయుధంతో సహా ఆరుగురిని అరెస్ట్ చేసిన తాడ్వాయి పోలీసులు!**

**పోలీసుల అప్రమత్తతతో భగ్నమైన భారీ నేర కుట్ర -- అక్రమ ఫైర్ ఆర్మ్, రబ్బర్ బుల్లెట్లు స్వాధీనం.**

**జిల్లా ఎస్పీ యంరాజేష్ చంద్ర**






**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** గురువారం రోజున తాడ్వాయి పోలీస్ స్టేషన్, కృష్ణాజీవాడి శివాలయం సమీపంలో కొంతమంది అనుమానితులు ఏదో నేరం చేయుటకు పన్నాగం వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం రాగా వెంటనే తాడ్వాయి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి కృష్ణాజీవాడి గ్రామ శివాలయం వద్దకు వెళ్ళగా పోలీసు వారిని చూసి పరిపోతున్న వారిని పోలీసువారు వారు వెంబడించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ విషయములో కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ యస్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్ఐ నరేష్, సదాశివనగర్ ఎస్ఐ మరియు వారి సిబ్బంది ఐటికోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పీసీ యాదగిరి, సీసీఎస్ పీసీలు మైసయ్య, కిషన్ తదితరులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల ద్వారా జరిగే భారీ కుట్ర యొక్క పూర్తి సమాచారం మరియు అందులో ప్రమేయం ఉన్న వ్యక్తులు అందరినీ గుర్తించాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళ్తే... కామారెడ్డి కి చెందిన భూస శ్రీనివాస్ అనే వ్యాపారవేత్తకు నిందితులైన నిట్టు నర్సింగ రావు, వడ్డే స్వామి, పులి ప్రశాంత్ గౌడ్ మరియు సూరం స్వామిలతో గతం నుంచి పరిచయం కలదు. వీరి మధ్య గతంలో ఆర్థిక లావాదేవీలు జరిగినవి. భూస శ్రీనివాస్ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉందని భావించిన నిందితులు, పాత ఆర్థిక బాకీలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టవచ్చని దురుద్దేశముతో ఆయనను కిడ్నాప్ చేయాలని ముందస్తుగా పథకం రచించారు. కిడ్నాప్‌ను అమలు చేయడానికి ఒక ప్రాణాంతక ఆయుధం ఉంటే భూస శ్రీనివాస్ ని బయపెట్టి అతని వద్ద ఉన్న పెద్దమొత్తములోని నగదు తీసుకోవచ్చని నిందితులు భావించి మహారాష్ట్రలో అక్రమంగా తుపాకులు లభిస్తాయని వారికి పరిచయం ఉన్న అజయ్ మరియు వైభవ్ అనే వ్యక్తులను సంప్రదించగా, వారు నయ్‌గావ్‌కు చెందిన మారుతి గోకే అనే వ్యక్తి ద్వారా తుపాకీ కొనుగోలు చేయవచ్చని సూచించారు. దాంతో నిందితులు నర్సింగరావు మరియు ఒడ్డే స్వామి కలిసి తేదీ 12-05-2026న మహారాష్ట్రకు వెళ్లి అజయ్ హన్మంత రావ్ గోంగపాలే మరియు వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ సహకారంతో మారుతి ఘోకేను కలుసుకొని రూ.30,000కు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా అడ్వాన్స్‌గా రూ.27,000 నగదు చెల్లించినారు. ఈ నేపథ్యంలో తేదీ 27-05-2026 న మారుతి ఘోకే అందజేసిన తుపాకీని వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ మరియు అజయ్ హన్మంత రావ్ గోంగపాలే కలిసి తీసుకుని కృష్ణాజివాడ గ్రామ సమీపానికి చేరుకుని నిందితులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్న సమయంలో తాడ్వాయి పోలీసులు చాకచక్యముగా వ్యవహరించి ఈ కిడ్నాప్ కుట్రను భగ్నం చేయడం జరిగింది. విచారణలో నిందితులు త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ధనికుడైన బుసా శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేసి అతని కుటుంబ సభ్యుల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేయాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. ఇందుకోసం మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ ప్రాంతానికి చెందిన వ్యక్తుల ద్వారా అక్రమ తుపాకీని కొనుగోలు చేసినట్లు విచారణలో బయటపడింది. స్వాధీనపు వివరములు:

1. ఒక నల్ల రంగు ఫైర్ ఆర్మ్, 2. రబ్బర్ బుల్లెట్లు-5, 3. ఎయిర్ రైఫిల్ పెల్లెట్ బాక్సులు-2, 4. మొబైల్ ఫోన్లు-5, ౨ 5. ఒక హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్, 6. రెండు మంకీ క్యాప్స్, 7. మాస్కులు-3, 8. నైలాన్ తాడు, 9. పసుపు రంగు టేప్, 10 .నల్ల రంగు గాగుల్స్, 11. నగదు రూ.3,000/-

నిందితుల వివరాలు:

1. నిట్టు నర్సింగా రావు (ఏ1) తండ్రి: నాగేందర్ రావు, వయస్సు: 55 సం.లు: చిట్యాల గ్రామం.
2. సూర స్వామి అలియాస్ వడ్డె స్వామి (ఏ2) తండ్రి: సాయిలు, వ: 27 సం.లు, సంతాయిపేట్ గ్రామం.
3. పులి ప్రశాంత్ గౌడ్ (ఏ3) తండ్రి: కృష్ణ గౌడ్, వయస్సు: 40 సం.లు, సంతాయిపేట్ గ్రామం
4. సురం స్వామి (ఏ4) తండ్రి: భీమయ్య, వయస్సు: 40 సం.లు, చిట్యాల గ్రామం.
5. వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ (ఏ5) ౹/శీ ప్రకాష్ వయస్సు: 21 సం.లు, నాయగావ్, మహారాష్ట్ర.
6. అజయ్ హన్మంత రావ్ గోంగపాలే (ఏ6) వయస్సు: 25 సం.లు, కొకులేగావ్, మహారాష్ట్ర,

నిందితుడు నిట్టు నర్సింగా రావు గతములో తాడ్వాయి పోలీస్ స్టేషన్ లోని హత్యా యత్నం కేసులో నేరస్తుదుగా ఉన్నాడు అని తెలిసినది. మిగిలివారివి కూడా పరిశీలిస్తున్నాము.

నిందితులపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 77/2026 కింద సెక్షన్ 61(2) బీఎన్ఎస్ మరియు 3, 4, 25(1 ఏ ఏ) ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఈ కేసులోని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. మరో నిందితుడు అయిన మారుతి ఘోకే , నాయగావ్, మహారాష్ట్ర పరారీలో ఉన్నాడు. అతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారు. అంతరాష్ట్ర నేర ముఠాల పట్ల ప్రజలందరూ, ముఖ్యంగా వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలి. మీ పరిసరాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, లేదా అక్రమ ఆయుధాల సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించండి.

మీరిచ్చే ఒక చిన్న సమాచారం, ఒక పెద్ద నేరాన్ని అడ్డుకోవచ్చు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి.

# అకాల వర్షాల నేపథ్యంలో షాబ్దిపూర్ షాబ్దీపూర్ తండ పీపీ సీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు డీఆర్డీవో విజయలక్ష్మి

**ధాన్యం సంచులను టార్పోలిన్‌తో పూర్తిగా కప్పాలి**

**గాలి ఎగిరిపోకుండా రాళ్లు ఉంచాలి**

**రైతులకు నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**



**కామారెడ్డి రూరల్ మే 28 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని శబ్దీపూర్ తండలో ఏర్పాటు చేసిన పీపీ సీ (ప్యాడీ పర్చేజ్ సెంటర్)ను అదనపు డీఆర్డీవో శ్రీమతి విజయలక్ష్మి ఈరోజు సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లు, ధాన్యం నిల్వ విధానం, రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఆమె ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కేంద్రంలో కంట వేసి నిల్వ ఉంచిన ధాన్యం సంచులను పరిశీలించిన విజయలక్ష్మి, ధాన్యం తడవకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కంట వేసిన సంచుల కింద తప్పనిసరిగా టార్పోలిన్ పరచాలని, అలాగే సంచుల పైభాగాన్ని కూడా టార్పోలిన్‌తో పూర్తిగా కప్పాలని తెలిపారు. వర్షపు నీరు లోపలికి వెళ్లకుండా అన్ని వైపులా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గాలి బలంగా వీచే పరిస్థితుల్లో టార్పోలిన్ ఎగిరిపోకుండా వాటిపై రాళ్లు లేదా ఇతర బరువైన వస్తువులు ఉంచాలని అధికారులకు సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా రైతులకు భారీ నష్టం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల ధాన్యం రక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. అకాల వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శబ్దీపూర్ తండ పీపీ సీ కేంద్రంలో అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యం వర్షాలకు తడిసి నష్టపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులు ఎక్కువ రోజుల పాటు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు తాగునీరు, నీడ, తూకాల సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, రైతుల శ్రమ వృథా కాకుండా ధాన్యం రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని విజయలక్ష్మి తెలిపారు. రైతులు కూడా ధాన్యం నిల్వ విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, ఏపీఎం శ్రీనివాస్, సీసీ గంగారెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో నెలకు రెండుసార్లు అందుబాటులో గుండె డాక్టర్

సికింద్రాబాద్ యశోద డాక్టర్ ఎమ్మెస్ ఆదిత్య




**కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో యశోద హెల్త్ సెంటర్లో డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ కామారెడ్డి కార్డియాలజిస్ట్ సర్వీస్ లో అందజేయడం మా ఉద్దేశం కార్డియాలజిస్ట్ వైద్యంలో నూతన విధానాలు వస్తున్నాయి రెగ్యులర్గా వచ్చే గుండె జబ్బులకు సర్జరీలు చేయడం మామూలే కానీ అడ్వాన్స్ టెక్నాలజీ ప్రతి గుండె జబ్బుల ఒకేలా ఉండదు . యశోద సికింద్రాబాద్ ఆస్పిటల్ లో నూతన ల్యాబ్ అందుబాటులోకి తెస్తున్నామని దీనివల్ల గుండె ఆపరేషన్లు సులభంగా చేసే ప్రక్రియ మొదలు పెడుతున్నామని హార్ట్ ఎటాక్ అనేది వయసుతో సంబంధం లేకుండా వచ్చే ఒక క్రిటికల్ సిచువేషన్ కాబట్టి సిమ్టమ్స్ దడ రావడం తిప్పడం అనేది కొద్దిగా శరీరంలో మార్పులు రాగానే వెంటనే వైద్యుని సంప్రదించాలని సి పి ఆర్ వల్ల గుండె జబ్బులు వచ్చిన వారిని ఎంజియోగ్రామ్ చేసి అవసరమైన చికిత్స స్టంట్ గాని ఓపెన్ సర్జరీ గాని లేదా ఫేస్ మేకర్ అమర్చే విధంగా వైద్యం అందిస్తామని కొంతవరకు రక్షించచ్చుని సిపిఆర్ ను చేసే విధానం అందరికీ అర్థమయ్యేలా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తామని యశోద హాస్పిటల్ లో దాదాపు 12 మంది కడియాస్టీలు ఉన్నారని 24/7 అందుబాటులో ఉంటారని డాక్టర్ ఆదిత్య తెలియజేశారు.

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

**22 ఎకరాల మేర కబ్జాలను తొలగించిన హైడ్రా**

**ఖైతలాపూర్లోని రహదారి ఆక్రమణల తొలగింపు**

**హైదరాబాద్ :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్సెంట్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. × చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. × హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలిం చింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారిం చుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

## ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల :** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.

## ఆర్టీసీ ఆర్ ఎం పై ఎమ్మెల్యే గంగుల మండిపాటు

**కరీంనగర్ :** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆర్టీసీ ఆర్ ఎం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆర్టీసీ డ్రైవర్ ను సస్పెండ్ చేసిన విషయం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలు చేయాలని అన్న డ్రైవర్ ను సస్పెండ్ చేయడం ఏంటి? డ్రైవర్ ఓ పార్టీ కి సంబంధించిన వ్యక్తి కాదని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందాం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది. సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు. సింగరేణి సంస్థ,ఇందులో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు సంపూర్ణ అవగాహన ఉందని, సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి,సీఎండీ జ్యోతిబుద్ధ ప్రసాద్ లతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ సంస్థకు 125 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని,ఇది ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు కేసీఆర్ మార్గనిర్దేశంతో పార్లమెంటులో పోరాడుతానని,ప్రధాని నరేంద్రమోడీతో మాట్లాడుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు. సింగరేణిలో పని చేస్తున్న యువ కార్మికులు సంఘంలో చురుకైన పాత్ర పోషించే విధంగా మరింత ప్రోత్సహిస్తూ,కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టా మధుకర్,బాల్క సుమన్, దివాకర్ రావు,గండ్ర వెంకటరమణారెడ్డి,రేగా కాంతారావు,బానోతు హరిప్రియ,దుర్గం చిన్నయ్య,దిండిగల రాజేందర్,చిరుమళ్ల రాకేష్,కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరులైన కార్మికులు,ఉద్యమకారులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు,"జై తెలంగాణ జైజై తెలంగాణ",జై సింగరేణి జైజై సింగరేణి","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి "అంటూ నినాదాలు చేశారు.

## రాబందుల రాజ్యం మనకొద్దు.

**ఇంధనం పెంపుదలను నిరసిస్తూ ఎద్దుల బండ్ల నిరసన**

**పాల్గొన్న వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి.**

**వనపర్తి :** ఆదాని,అంబానీ లాంటి రాబందులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను నిలువు ముంచుతోంది బిజెపి సర్కార్. ఇంధన పెంపుదలను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన ఎద్దుల బండ్ల నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్ర బిజెపి సర్కార్ మొదటి భోగిలో మోదీ రెండో భోగిలో ఆదాని అంబానీ లాంటి వారు ప్రయాణిస్తూ దేశాన్ని రాబందుల పిక్కుతింటున్నారని ఈ డబల్ ఇంజన్ సర్కారుకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఎశ్రీజీ మేఘారెడ్డి, శివసేనరెడ్డి లు వనపర్తి లో ఎద్దుల బండ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఇంధనంపై పెంచిన రేట్లు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గంటలు మోగిస్తే చప్పట్లు కొట్టినంత మాత్రాన నిరుపేదల సమస్యలు తీరవని, ప్రజలకు అధిక భారం లేకుండా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అధిక ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు వనపర్తి లో ధర్నాలు చేయడం సరికాదని బాధ్యత యుతంగా వ్యవహరించి మోడీ ఇంటి ముందల ధర్నాలు చేసి రాష్ట్రానికి ఏదైనా మేలు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పే అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ ఇప్పటికే మూడు పర్యాయాలు ఏడున్నర రూపాయలను పెట్రోల్ డీజిల్ పై పెంచిందని పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఇంధనం ధరలను వెంటనే తగ్గించకపోతే జిల్లా మండల గ్రామస్థాయిలోని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి మెడలు వంచాల్సి వస్తుంది అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మంచి దోస్తాన్ మైంటైన్ చేస్తున్నాయని వారి కార్యకలాపాలు నిరసిస్తూ మనం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుదేశంలోని 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వమే ఉందని మరి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయడం లేదంటూ నిలదీశారు. వడ్ల కొనుగోలు నీతులు చెప్పే నాయకులు వడ్ల కష్టాలు పెంచడానికి మీరు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వాస్తవం కాదా అన్నారు. ఎఫ్ సి ఐ లకు, గోదాములకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టకపోగా పైపెచ్చు ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. వారి నిరంకుష పాలనను నిరసిస్తూ అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి నరేంద్ర మోడీ సర్కార్ను ముట్టడించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అనే ఇంజన్ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో కేంద్రంలోనూ రాహుల్ గాంధీ మరో ఇంజన్ గా మారతారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు, వనపర్తి

## బిజినెస్

### సగానికి తగ్గిన వెంచర్ ఇన్వెస్ట్‌మెంట్స్




వెంచర్ క్యాపిటల్, ప్రయివేట్ ఈక్విటీ(పీఈ) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో సగానికి క్షీణించాయి. వెరసి ఏప్రిల్‌లో 38 డీల్స్ ద్వారా 2.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ప్రధానంగా డాలరుతో మారకంలో రూపాయి క్షీణత, రాజకీయ భౌగోళిక ఆందోళనలు దెబ్బతీశాయి. ఐవీసీఏ, కన్సల్టెన్సీ సంస్థ ఈవై విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025 ఏప్రిల్‌తో పోలిస్తే విలువలో 50 శాతం తగ్గాయి. 2026 ఏప్రిల్‌లో 83 లావాదేవీలు నమోదయ్యాయి. ఇవి 29 నెలల కనిష్టంకాగా.. గతేడాది ఏప్రిల్‌లో 134, ఈ ఏడాది మార్చిలో 131 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. డాలరుతో మారకంలో రూపాయి 96 స్థాయికి పడిపోవడం, అధికస్థాయిలలో కొనసాగుతున్న ముడిచమురు ధరలు, రాజకీయ భౌగోళిక ఆందోళనలు పెట్టుబడులను ప్రభావితం చేసినట్లు ఈవై పార్ట్‌నర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. ఐసీఐసీఐ ప్రుడెన్సియల్ ఆల్టర్నేటివ్స్ 28.3 కోట్ల డాలర్ల పెట్టుబడులు గత నెలలో నమోదైన అతిపెద్ద డీల్‌గా నివేదిక తెలియజేసింది. బెంగళూరు, పుణేలలో ఆర్ఎంజెడ్ కార్యాలయ ఆస్తులలో ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడించింది.

### అందుబాటులోకి ఐటీఆర్--2

**న్యూఢిల్లీ:** ఆదాయపన్ను శాఖ 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి (2025--26 ఆర్థిక సంవత్సరం) ఐటీఆర్--2 (రిటర్నుల పత్రం)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఈ ఫైలింగ్ పోర్టల్‌పై రిటర్నుల దాఖలు సాధ్యపడుతుంది.




వ్యాపారం లేదా వృత్తి నుంచి ఎలాంటి ఆదాయం లేని వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ్‌లు), మూలధన లాభాలు ఆర్జించి ఉంటే ఐటీఆర్--2ను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నెల 15న ఐటీఆర్--1, ఐటీఆర్--4 పత్రాలను సైతం ఆదాయపన్ను శాఖ అందుబాటులోకి తేవడం గమనార్హం. వ్యక్తిగత ఆదాయపన్ను చెల్లింపుదారులు ఐటీఆర్--1, 2 దాఖలుకు జూలై 31 తుది గడువుగా ఉంది. అదనంగా, ఈసారి ఐటీఆర్--2 ఫారంలో పన్ను చెల్లింపుదారుల కోసం కొన్ని కీలక మార్పులు చేసినట్లు ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. ముఖ్యంగా విదేశీ ఆస్తులు, క్రిప్టో కరెన్సీ లావాదేవీలు, అధిక విలువ గల పెట్టుబడుల వివరాలను మరింత స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. అలాగే ముందుగా నింపిన సమాచారం (ప్రీ--ఫిల్డ్) సౌకర్యాన్ని కల్పించడం వల్ల బ్యాంక్ వడ్డీలు, డివిడెండ్‌లు, టీడీఎస్ వివరాలు ఆటోమేటిక్‌గా కనిపించే అవకాశం ఉంది. దీంతో రిటర్నుల దాఖలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# ముకేశ్ అంబానీ వేతనం సున్నా..

## వరుసగా ఆరోసారి జీతం అందుకోని రిలయన్స్ చైర్మన్

**న్యూఢిల్లీ :** దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీ వరుసగా ఆరోసారి ఎలాంటి వేతనం అందుకోలేదు. 2008-09 నుంచి 2019-20 వరకు ప్రతియేటా రూ.15 కోట్ల వార్షిక రెమ్యునేషన్ అందుకున్న ముకేశ్.. 2020-21 నుంచి 2025-26 వరకు ఎలాంటి వేతనం తీసుకోలేదని సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆయన డివిడెండ్ మాత్రమే తీసుకుంటున్నారు. కరోనా సమయంలో తన వేతనాన్ని పూర్తిగా విరాళం ఇచ్చిన ఆయన ఆ సమయంలో భవిష్యత్తులో జీతం తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. ఇక అప్పటి నుంచి(2020-21 నుంచి 2025-26 వరకు) ఇప్పటి వరకు ఎలాంటి వేతనం పొందలేని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.
గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ముకేశ్ అంబానీ ఎలాంటి వేతనం తీసుకోలేదని, అలవెన్స్‌లు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు మాత్రం పొందారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ కన్సాలిడేటెడ్ నికర లాభం 95,754 కోట్ల లాభాన్ని ఆర్జించగా, మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,19,103 కోట్లకు చేరుకున్నది. కంపెనీలో 1.61 కోట్ల షేరు కలిగివున్న ముకేశ్ అంబానీ గతేడాదికిగాను రూ.9.66 కోట్ల డివిడెండ్



చెల్లింపులు జరిపారు. సంస్థలో ప్రమోటర్లు 664.5 కోట్ల షేర్లు లేదా 50.07 శాతం వాటా ఉండటంతో రూ.3,987 కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది.
అలాగే అంబానీ బ్రదర్స్ నిఖిల్, హితాల్ మెస్వానీలు రూ.25 కోట్ల వార్షిక వేతనాన్ని అందుకున్నారు. వీటిలో రూ.10 కోట్లు..వేతనం, అలవెన్స్ వంటి రూపంలో ఆయన పొందారు. 2023లో కంపెనీ బోర్డులోకి చేరిన ఆయన పిల్లలు ఇషా, ఆకాశ్, అనంత్‌లు గత ఆరేండ్ల నుంచి ఎలాంటి వేతనం పొందలేదని పేర్కొంది. వీరు కేవలం వేతనం కింద రూ.12.17 కోట్లు(రూ.2.29 కోట్లు కమిషన్ కలుపుకొని) గతేడాదికిగాను పొందారు. కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రామిందర్ సింగ్ గుజ్రాల్, శుమీత్ బెనర్జీ, ఎస్బీఐ మాజీ చైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్య, మాజీ సీవీసీ కేవీ చౌదరి, బ్యాంకింగ్ వెటరన్ కేవీ కామ్‌లు కమిషన్ కింద రూ.2.5 కోట్లు పొందారు. అంతక్రితం ఏడాది అందుకున్న రూ.2.25 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగింది.

**రిటైల్ రంగం అంతంతే: రిలయన్స్**

దేశీయ సంఘటిత రిటైల్ రంగం స్వల్పకాలికంగా ఒత్తిడికి గురికాకతప్పదని రిలయన్స్ రిటైల్ వెల్లడించింది. అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్న స్థూల ఆర్థిక పరిస్థితులు నిరాశాజనకంగా ఉండటం ఇందుకు కారణమని, కానీ, భవిష్యత్తులో ఈ రంగం రెండంకెల వృద్ధిని నమోదు చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ రిటైల్ రూ.3 లక్షల కోట్ల విక్రయాలు జరిపింది.

# రూపాయిని ఇంకా నష్టపోనివ్వాలి..

## మరికొంత కాలం ఆర్బీఐ జోక్యం చేసుకోవద్దు

ముంబై, మే 28: కరెన్సీ మార్కెట్‌లో రూపాయి పతనాన్ని స్వేచ్ఛగా కొనసాగనివ్వాలని, మరికొంత కాలం ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జోక్యం చేసుకోవద్దని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. అప్పుడే అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను భారతీయ కరెన్సీ తట్టుకోగలదని వ్యాఖ్యానించారు. అలాగే ద్రవ్యోల్బణం విజృంభిస్తే.. దాన్ని కట్టడి చేసేందుకు వడ్డీరేట్ల పెంపునకు బదులు ఇతర ద్రవ్యపరమైన సాధనాలను వినియోగించాలని పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో ఆర్బీఐకి దువ్వూరి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను రెండో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షను వచ్చే వారం ఆర్బీఐ చేపట్టనున్న క్రమంలో దువ్వూరి వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడంలో ద్రవ్య విధానం పాత్ర ఎప్పుడూ చివర్లోనే అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే వడ్డీరేట్ల పెంపుతోనే ద్రవ్యోల్బణం ఆందోళనల్ని తగ్గించవచ్చని విశ్వసిస్తే ఆర్బీఐ ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయవచ్చునని కూడా అన్నారు.

**నిజంగా సవాలే..**

ప్రతికూల పరిస్థితుల్లో రూపాయి మారకం విలువను స్థిరీకరించడం నిజంగా ఓ సవాలేనని దువ్వూరి అన్నారు. కాగా, ఈ నెల 20న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ తొలిసారి 97 మార్కు దరిదాపుల్లోకి వెళ్లింది. దీంతో ఆర్బీఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అప్పట్నుంచి కొద్దికొద్దిగా కోలుకోవడం మొదలుపెట్టింది. 'మారకం రేటు సంక్షోభాలు చివరకు నమ్మకాన్నే దెబ్బతీస్తాయి. ఒకవేళ మదుపర్లు, దిగుమతిదారులు, ప్రజలు రూపాయి విలువ మరింత పడిపోతుందనే విశ్వసిస్తే.. ఇంకా అప్రమత్తమవుతారు. ఈ పరిణామం రూపాయిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది. అప్పుడు లాభాల కోసం ఎగుమతిదారులు తమ డాలర్లను వెనుకకు తీసుకురావడాన్ని ఆలస్యం చేస్తారు. ఫలితంగా దిగుమతిదారులు డాలర్ల కొనుగోలుకు ఎగబడుతారు. ప్రజలు బంగారంపై దృష్టి పెడితే.. మదుపర్లు నష్టాలను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు' అని దువ్వూరి విశ్లేషించారు. ఈ సమయంలోనే ఆర్బీఐ, ఇతరత్రా విధానకర్తలు భయపడకుండా, రక్షణాత్మకంగా కాకుండా సమర్థవంతమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

**తగ్గిస్తే అది.. పెంచితే ఇది..**

'కీలక వడ్డీరేట్లను తగ్గిస్తే దేశ ఆర్థిక వృద్ధికి మద్దతిచ్చినట్టవుతుంది. కానీ ద్రవ్యోల్బణం విజృంభించే ప్రమాదం ఉన్నది. పరిస్థితులు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనానికీ దారితీయగలవు. అలాగే వడ్డీరేట్లను పెంచితే జీడీపీకి దెబ్బ. కాబట్టి ఈ విషయంలో బ్యాలెన్సింగ్.. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీకి ఎప్పుడూ కత్తి మీద సామే' అని దువ్వూరి అభిప్రాయపడ్డారు. జూన్ 3-5 తేదీల్లో ఆర్బీఐ ద్రవ్య సమీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియా సంక్షోభంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పరుగులు పెడుతున్న ముడి చమురు ధరలు.. దేశీయ మార్కెట్‌లో ఇంధన ధరల్ని ఎగదోస్తున్నాయి. ఇప్పటికే లీటర్ పెట్రోల్, డీజిల్ రేట్లు దాదాపు రూ.8 చొప్పున ఎగిశాయి. సీఎన్‌జీ, వంటగ్యాస్ ధరలూ ఎగబాకాయి. ఈ నేపథ్యంలో రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్ష నిర్ణయాలు అత్యంత కీలకమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతం వద్ద ఉన్నది. ఏడాది కిందట 6.50 శాతంగా ఉంటే.. 1.25 శాతం మేర ఆర్బీఐ తగ్గించింది.

## మరొక్క అడుగు..

# ఫైనల్‌కు చేరేదెవరు?

సాయి సుదర్శన్ - శుభ్‌మన్ గిల్.. నిలకడగా ఆడుతూ ఒక్కొక్క గేర్ మార్చుకుంటూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే జోడీ..
వైభవ్ సూర్యవంశీ- యశస్వి జైస్వాల్.. విధ్వంసకరమైన బ్యాటర్లు. వచ్చీరాగానే సిక్స్ కొడదామా లేకపోతే ఫోర్‌తో ఇన్నింగ్స్‌ను ఆరంభిద్దామా అనే బ్యాటర్లు..
రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఆసక్తికర పోరు వీరిద్దరి మధ్యే అనడంలో సందేహం లేదు. శుక్రవారం జరగనున్న ఈ మ్యాచ్‌లో విజేతగా నిలిచే జట్టు ఫైనల్‌కు చేరుకొని.. కప్పు కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది.

**ఓడినా.. ముందుకొచ్చి**

ఐపీఎల్ 2026 సీజన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచిన గుజరాత్ టైటాన్స్ తొలి క్వాలిఫయర్‌లో ఘోరంగా ఓడింది. ఆర్సీబీ బ్యాటర్ల ముందు బౌలింగ్ తేలిపోవడంతో ఏకంగా 254 పరుగులు సమర్పించుకుంది. లక్ష్య ఛేదనలో 162 పరుగులకే కుప్పకూలింది. టాప్ -3 బ్యాటర్లు విఫలమైతే పరిస్థితి ఎలా ఉంటుందో జీటీకి బాగా తెలిసొచ్చింది. ఐపీఎల్ ఆరెంజ్ క్యాప్ రేసులోని సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ నుంచి మంచి ఆరంభం వస్తేనే గుజరాత్ విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయి. మరోవైపు, మిడిలార్డర్‌లో నిలకడగా ఆడే ప్లేయర్ లేకపోవడం జీటీ బలహీనత. బౌలింగ్ విషయంలో గుజరాత్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవు. గత మ్యాచ్ మినహా మిగతా వాటిల్లో మెరుగైన ప్రదర్శన చేశారు. కగిసో రబాడ (26), రషీద్ ఖాన్ (19), సిరాజ్ (17) ఒక్కసారి లయను అందుకొంటే ప్రత్యర్థి బ్యాటర్లకు కష్టాలు తప్పవు. సాయి కిశోర్, వాషింగ్టన్ సుందర్ స్పిన్ ఆల్‌రౌండర్లతోపాటు జేసన్ హోల్డర్ వంటి పేస్ ఆల్‌రౌండర్ మంచి ఫామ్‌లో ఉన్నారు.




**అలా వచ్చి.. అద్భుత విజయంతో**

రాజస్థాన్ ప్రయాణం చాలా క్లిష్టమైంది. నాకౌట్ స్టేజ్‌కు చేరుకోవడానికే చాలా ఇబ్బందులు పడింది. వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ నుంచి నిలకడగా పరుగులు వస్తున్నాయి. మరోవైపు, యశస్వి, ఫెర్రీరా అప్పుడప్పుడు మినహా.. తమదైన శైలిలో ఈసారి సీజన్‌లో ప్రభావం చూపించలేదు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్‌పై టాప్ ఆర్డర్ అదరగొట్టినా.. మిడిలార్డర్ ఇబ్బంది పడటంతో అనుకున్నంత మేర స్కోరును సాధించలేదని ఆ జట్టు సారథే చెప్పాడు. రాజస్థాన్ బౌలింగ్ యూనిట్‌ను జోఫ్రా ఆర్చర్ ముందుండి నడిపించాడు. ఎస్ఆర్‌హెచ్‌పై కీలక బ్యాటర్లను పెవిలియన్‌కు పంపించి దెబ్బ కొట్టాడు. అతడికి తోడుగా నాంద్రీ బర్గర్ చెలరేగడం ఆర్ఆర్‌కు కలిసొచ్చింది. రవీంద్ర జడేజా సైలెంట్‌గా వికెట్లు తీస్తూ జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మరో స్పిన్నర్ యశ్ రాజ్ పుంజా కూడా మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు.

**ముఖాముఖి..**

ఇప్పటి వరకు ఐపీఎల్‌లో గుజరాత్ - రాజస్థాన్ జట్లు 10సార్లు తలపడ్డాయి. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని గుజరాత్ ఏడు మ్యాచుల్లో గెలిచింది. మరో మూడింట్లోనే రాజస్థాన్ విజయం సాధించింది.

## స్పోర్ట్స్

### వేలంలోకి వైభవ్ సూర్యవంశీ..

### రూ.30 కోట్లు చెల్లిస్తానన్న సెహ్వాగ్



**ఇంటర్నెట్ డెస్క్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 29 బంతుల్లోనే 5 ఫోర్లు, 12 సిక్స్‌లు బాది 97 పరుగులు చేశాడు. ఈ సంచలన ఇన్నింగ్స్‌తో ఐపీఎల్‌లో ఒక సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా క్రిస్ గేల్ (59) పేరిట ఉన్న రికార్డును వైభవ్ (65) బ్రేక్ చేశాడు. ఈ నేపథ్యంలో మాజీ ఆటగాళ్లు వైభవ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఎలిమినేటర్ మ్యాచ్ సందర్భంగా వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్ కామెంటెటరీ చేశారు. వీరి మధ్య వైభవ్ టాపిక్ వచ్చింది. ఒకవేళ సూర్యవంశీ వేలంలోకి వస్తే ఎంత డబ్బు చెల్లిస్తారని సెహ్వాగ్‌ని హర్భజన్ అడిగాడు. సెహ్వాగ్ ఏ మాత్రం ఆలోచించకుండా తాను రూ.30 కోట్లు చెల్లిస్తానని చెప్పాడు.
నచ్చనివాళ్లు.. నీకు 15 ఏళ్లు కాదంటారు: వైభవ్‌కు రస్సెల్ కీలక సూచన
వైభవ్‌లో స్పెషల్ టాలెంట్ ఉంది: అరుణ్ ధుమాల్
ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా వైభవ్‌పై ప్రశంసలు కురిపించారు. అతనిలో 'స్పెషల్ టాలెంట్' ఉందని.. ఈ కుర్రాడు మరింత రాటుదేలడానికి బీసీసీఐ, రాజస్థాన్ రాయల్స్ మార్గదర్శకత్వం అందిస్తాయని పేర్కొన్నారు. "వైభవ్ టెంపర్‌మెంట్ ఇలానే కొనసాగేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని బీసీసీఐ, రాజస్థాన్ ఫ్రాంఛైజీ అందిస్తాయి. క్రీడల్లో కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ దృఢత్వం అవసరం. అతను రాబోయే మరెన్నో సంవత్సరాలపాటు టీమ్‌ఇండియా తరపున రాణించేలా చూడటంలో మా వంతు కృషిని మేం తప్పకకుండా చేస్తాం" అని అరుణ్ ధుమాల్ తెలిపారు.

# జూన్‌లో టాలీవుడ్ జాతర..

## ‘పెద్ది’ నుంచి ‘స్వయంభూ’ వరకు భారీ రిలీజ్‌లు రెడీ!

2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. జూన్ మొదటి వారంలోనే టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊపు రానుంది. జూన్ 3న ‘అసురాసుర’ సినిమా విడుదల కానుంది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇక జూన్ 4న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది’ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ట్రైలర్, టీజర్లు సోషల్ మీడియాలో భారీ హైప్ క్రియేట్ చేశాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో యాక్షన్, ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అదే వారంలో జూన్ 5న ‘రావ్ బహదూర్’ విడుదల కానుంది. అలాగే హాలీవుడ్ ఫాంటసీ యాక్షన్ చిత్రం ‘మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్’ కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మొదటి వారంలోనే బాక్సాఫీస్ వద్ద మంచి పోటీ కనిపించనుంది. జూన్ రెండో వారం మాత్రం కాస్త నెమ్మదిగా ఉండనుంది. జూన్ 11న ‘సంగీతం’ అనే సినిమా మాత్రమే విడుదల కానుంది. సంగీతం ప్రధానంగా తెరకెక్కిన ఈ చిత్రంపై సంగీత ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. అయితే అసలు పోటీ మాత్రం జూన్ మూడో వారంలో కనిపించనుంది. జూన్ 19న ఒకేసారి నాలుగు సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. ‘బాలన్ ది బాయ్’, ‘ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు’, హారర్ కామెడీ మూవీ ‘చెట్టు మీద దెయ్యం నాకేం భయం’, అలాగే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కిన ‘మా ఇంటి బంగారం’ సినిమాలు ఒకేరోజు విడుదల కానున్నాయి. ఈ నాలుగు చిత్రాలు పూర్తిగా భిన్నమైన జోనర్లలో ఉండటంతో ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్ లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా హారర్ కామెడీ సినిమాలకు ఇటీవల మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో ‘చెట్టు మీద దెయ్యం నాకేం భయం’పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. జూన్ చివరి వారం మాత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హంగామా ఉండనుంది. జూన్ 26న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘స్వయంభూ’ విడుదల కానుంది. ఈ సినిమాపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి బజ్ నెలకొంది. అదే రోజున స్పోర్ట్స్ డ్రామా ‘సూపర్ గోల్’ కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన ఇంటెన్స్ డ్రామా ‘లెనిన్’ కూడా జూన్ 26నే విడుదల కానుండటం విశేషం. దీంతో నెలాఖరులో మూడు ప్రధాన చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగనున్నాయి. మొత్తం మీద చూస్తే 2026 జూన్ నెల టాలీవుడ్ ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వబోతోందనే చెప్పాలి. భారీ పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న కాన్సెప్ట్ మూవీస్ వరకు అన్ని రకాల చిత్రాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక వీటిలో ఏ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## వాట్ ఏ ప్లాన్ గురూ.. మహేశ్ బాబు వారణాసి వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్ ఆన్ ది వే.. !

మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. జక్కన్న టీం నెక్ట్స్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్ తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్ స్టాప్ నెల పాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్ బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీ ఫస్ట్ పార్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయన్నట్టు ఇప్పటికే ప్రకటించింది టీం. సెకండ్ పార్ట్ 2029లో వస్తుందని వార్తలు రాగా.. రాజమౌళి టీం రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




## సూర్య ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ లాంగ్ వీకెండ్‌ను టార్గెట్ చేస్తూ ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తుంది. ‘సార్’, ‘లక్కీ భాస్కర్’ వంటి వరుస హిట్లతో జోరుమీదున్న వెంకీ అట్లూరి, ఈసారి సూర్యతో కలిసి ఒక విలక్షణమైన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాను ప్రేక్షకు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో సూర్య 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ ‘సంజయ్ విశ్వనాథ్’ పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతుండగా.. సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు కథానాయికగా నటిస్తుంది. సీనియర్ నటీమణులు రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, మరియు భవాని శ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి సినిమాటోగ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## భారతీయ ఇండీ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా రానా



తెలుగు హీరో రానా దగ్గుబాటికి చెందిన ‘స్పిరిట్ మీడియా’ మన దేశంలో ఇండీ సినిమాలకు సరికొత్త ప్లాట్‌ఫామ్‌గా మారుతూ కొత్త ట్రెండ్ సెట్ చేస్తుంది. ఇండియాలోని అన్ని భాషలకు చెందిన చిన్న చిత్రాలను, క్రియేటివ్ కథలను సపోర్ట్ చేస్తూ వాటిని థియేటర్ల వరకు తీసుకురావడానికి స్పిరిట్ మీడియా గట్టిగా ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్ ఫెస్టివల్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న సినిమాలను, మన నేటివిటీకి దగ్గరగా ఉండే నిజాయితీ గల కథలను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడమే స్పిరిట్ మీడియా మెయిన్ టార్గెట్. దీనివల్ల పెద్దగా గుర్తింపు లేని ఎంతోమంది ప్రతిభావంతులైన దర్శకులు, రచయితలకు తమ కథలను దేశవ్యాప్తంగా చూపించే ఒక అద్భుతమైన ఛాన్స్ దొరుకుతోంది. ఈ ఇండీ ఫిలిం మూవ్‌మెంట్‌లో ప్రస్తుతం నార్త్ ఈస్ట్ సినిమాలు చాలా స్పెషల్‌గా నిలుస్తూ వేగంగా ఎదుగుతున్నాయి. సిక్కిం, అస్సాం, మణిపూర్ లాంటి ప్రాంతాల నుండి వస్తున్న సినిమాలు ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతి ఇస్తున్నాయి. అక్కడి విభిన్నమైన కల్చర్‌ని, అచ్చమైన భావోద్వేగాలని చాలా రియలిస్టిక్‌గా చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ గా ఈ శుక్రవారం థియేటర్లలోకి వస్తున్న సిక్కిం మూవీ ‘షేప్ ఆఫ్ మోమో’ని చెప్పుకోవచ్చు. ట్రిబేనీ రాయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే 15కి పైగా అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. జోయా అక్తర్, పాయల్ కపాడియా లాంటి క్రేజీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ గా సపోర్ట్ ఇవ్వడం విశేషం. ఇలాంటి అద్భుతమైన సినిమాలను థియేటర్లకు తీసుకురావడం ద్వారా స్పిరిట్ మీడియా అన్ని ప్రాంతాల సినిమాలకు సమానమైన ఇంపార్టెన్స్ ఇస్తూ ఒక మంచి సినిమా కల్చర్ ని బిల్డ్ చేస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967